## పుల్లా శ్రీనివాస్‌కు డాక్టరేట్

హనుమకొండ చౌరస్తా, జూన్ 16 : హనుమకొండలోని మాస్టర్జీ డిగ్రీ, పీజీ కాలేజీలో కామర్స్ అధ్యాపకుడిగా పనిచేస్తున్న పుల్లా శ్రీనివాస్‌కు కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి శనివారం డాక్టరేట్ ప్రకటించారు. 'పర్ ఫార్మెన్స్ ఎవల్యుయేషన్ ఆఫ్ పవర్ సెక్టార్ ఏ స్టడీ' అనే అంశంపై కేయూ ప్రొఫెసర్ సక్రియ పర్యవేక్షణలో శ్రీనివాస్ తన పరిశోధన పూర్తి చేశారు.

## దరఖాస్తుల ఆహ్వానం

కరీమాబాద్, జూన్ 16: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ (ఎన్ఐఎఫ్‌డీ) హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న ఫ్యాషన్, ఇంటీరియర్ డిజైనింగ్, ఫొటోగ్రఫీ వంటి వృత్తి విద్యా డిప్లొమా, డిగ్రీ అడ్వాన్స్ డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆర్థికంగా వెనుకబడి, ఆసక్తి ఉన్న వారు మెరిట్ స్కాలర్‌షిప్ టెస్టు ద్వారా ఫీజులో రాయితీ పొందొచ్చునని సంస్థ డైరెక్టర్ రాముయాదవ్ తెలిపారు. ఈ నెల 22, 23వ తేదీల్లో గ్రాండ్ మెరిట్ స్కాలర్‌షిప్ టెస్టు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 20లోగా 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు. వివరాలకు www.nifdindia.in వెబ్‌సైట్ లేదా 9030610033, 9849167839 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## 'గోవధకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలి'

ఐనవోలు, జూన్ 16 : గోవధకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వరంగల్ విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రతినిధి ఉదయ్ శ్రీరామ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఐనవోలు శివారులో సుమారు 40 ఆవులను నిర్బంధించి, గోవధశాలలకు తరలించడానికి సిద్ధం చేస్తుండగా వీహెచ్‌పీ, బజరంగదళ్ కార్యకర్తలు అక్కడికి చేరుకుని వరంగల్ సీపీ, మామునూరు ఏసీపీ, ఐనవోలు ఎస్సైలకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. అలాగే, గోవధకు పాల్పడుతున్న వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

కాజీపేట, జూన్ 16 : కాజీపేట డీజిల్ కాలనీ చౌరస్తా సమీపంలో ఈ నెల 3న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. డీజిల్ కాలనీ చౌరస్తా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మసాగర్ గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు రొడ్డి శివకుమార్(21) తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. వెంటనే అతడిని ఎంజీఎం దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. అతడి అక్క రాజకుమారి ఫిర్యాదు మేరకు ఎస్సై లవన్‌కుమార్ కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

WANTED

jobs Apply Now!

★ Urgent Requirement for Corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali: 12th & Best Talking Skills. Vacancies-30, Sal+Incentives etc., Job Location: HNK. Cont: 9032744373.
NTW-7701

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

# కాలనీవాసుల పక్షాన పోరాడుతా..

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**

వినయ్‌భాస్కర్‌ను కలిసి సమస్యలను తెలుపుతున్న కాజీపేట బృందావన్ కాలనీవాసులు

కాజీపేట, జూన్ 16 : గ్రానైట్ పరిశ్రమలు, వాహనాలతో ఇబ్బందులు పడుతున్న బృందావన్ కాలనీవాసుల పక్షాన ఉండి సమస్య పరిష్కారం అయ్యేవరకూ పోరాడుతానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేట పట్టణం బృందావన్ కాలనీకి చెందిన పలువురు ఆదివారం దాస్యం వినయ్‌భాస్కర్‌ను వడ్డేపల్లిలోని ఆయన నివాసంలో కలిసి గ్రానైట్ పరిశ్రమ, లారీల వల్ల కలుగుతున్న ఇబ్బందులను వివరించారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఇళ్ల మధ్య రోడ్డు మీదుగా గ్రానైట్ లారీలు రాకపోకలు సాగిస్తుండడంతో దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. లారీల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని క్వారీ యాజమానులు, పోలీసులు ఫిర్యాదు చేస్తే స్థానికులపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. గతంలో ఈ సమస్యను తమ దృష్టికి తీసుకురావడంతో వాహనాల రాకపోకలు ఆగాయని, ఇప్పుడు ఎవరూ పట్టించుకోవడం లేదంటూ సమస్య ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ సమస్యను కాలనీవాసుల పక్షాన ఉండి పరిష్కరించినట్లు చెప్పారు. దీన్ని మళ్లీ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ప్రజల తరపున నిలబడేది ఒక్క బీఆర్ఎస్సేనని తెలిపారు. అధికారం ఉన్నా, లేకున్నా పట్టణ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. కాలనీవాసులు రవీందర్, రాజయ్య, సోనీ, భద్రయ్య, సరోజన, ఉమా, బుచ్చిరెడ్డి, వీరమల్లు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఐనవోలు: ఎమ్మెల్యే నాగరాజు చేతుల మీదుగా పురస్కారం, స్వర్ణ నంది అందుకున్న ఈవో నాగేశ్వర్‌రావు దంపతులు

## కళాకారులకు జాతీయ పురస్కారాలు

హనుమకొండ చౌరస్తా/ఐనవోలు/శాయంపేట, జూన్ 16 : తెలుగు సంస్కృతీ సాహితీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కళాకారులకు జాతీయ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో తెలుగు సంస్కృతీ సాహితీ సేవా ట్రస్టు వ్యవస్థాపక చైర్మన్ మాచవరం గౌరీశంకర్, గర్రెపల్లి నవీన్‌కుమార్, శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవా ట్రస్ట్, ప్రచార సేవా సమితి అధ్యక్షుడు కరుణాకర్ గుప్తా పాల్గొన్నారు. కాగా, తెలుగు సంస్కృతీ సాహితీ జాతీయ పురస్కారాన్ని ఐనవోలు మల్లికార్జునస్వామి దేవస్థాన ఈవో అద్దంకి నాగేశ్వర్ అందుకున్నారు. ఈ మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేతుల మీదుగా జాతీయ పురస్కారంతో పాటు అద్దంకి వసంత-నాగేశ్వర్‌రావు దంపతులకు స్వర్ణ నంది అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ తనను జాతీయ పురస్కారానికి ఎంపిక చేసిన తెలుగు సంస్కృతీ, సాహితీ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ గౌరీశంకర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, పద్మశాలి కుల పురాణాన్ని పటం కథగా చెప్పే ఏకైక కళాకారుడు శాయంపేట మండల కేంద్రానికి చెందిన పురాణం రమేశ్‌ను కూడా జాతీయ పురస్కారం అవార్డుతో ఎమ్మెల్యే నాగరాజు సత్కరించారు.

## క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

హసన్‌పర్తి, జూన్ 16 : బాక్సింగ్‌లో క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హసన్‌పర్తిలోని జడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం నిర్వహించిన బాక్సింగ్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు కష్టపడితే జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించొచ్చన్నారు. బాక్సింగ్ క్రీడాపరికరాలను అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్రీడా శిబిరం నిర్వహణకు ఆర్థికసాయం అందించిన నిరంజన్‌రెడ్డి, కనపర్తి కిరణ్, పావుశెట్టి, పృథ్వీరాజ్, చంద్రమోహన్, కోచ్ శీలం పార్థసారథి, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ పెద్దమ్మ నర్సింహరాములు పాల్గొన్నారు.

## తల్లీ కొడుకులపై దాడి

గీసుగొండ, జూన్ 16: ప్రియుడు, అతడి తల్లిపై ప్రియురాలి తండ్రి, సోదరులు దాడి చేసిన ఘటన వరంగల్ 16వ డివిజన్ కీర్తినగర్ కాలనీలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. కీర్తినగర్ కాలనీకి చెందిన యూసఫ్ షరీఫ్ కుమార్తె, అదే కాలనీలో ఉంటున్న అద్నాన్ అలీ కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇరు కుటుంబాల మధ్య గతంలో అనేకసార్లు గొడవ జరిగింది. దీంతో యూసఫ్ షరీఫ్ తన కుటుంబంతో కలిసి హనుమకొండకు మకాం మార్చాడు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం అద్నాన్‌అలీ హనుమకొండకు వెళ్లి ప్రియురాలితో గొడవపడి ఆమె ఫోన్‌ను తీసుకెళ్లాడు. విషయం తెలుసుకున్న యువతి కుటుంబ సభ్యులు కీర్తినగర్ కాలనీకి వచ్చి అభినబ్వీఅలీతో పాటు అతడి తల్లి సమీనాపై కత్తి, గొడ్డలితో దాడి చేశారు. వారు కేకలు వేయడంతో పారిపోయారు. వెంటనే స్థానికులు గమనించి బాధితులను 108 వాహనంలో ఎంజీఎం దవాఖానకు తరలించారు. ఎస్సై వెంకన్న ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. దాడి చేసిన వారు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

ఊరుగొండ వద్ద బోల్తాపడిన ట్యాంకర్ నుంచి ఆయిల్ తీస్తున్న సిబ్బంది

## ఊరుగొండలో ఆయిల్ ట్యాంకర్ బోల్తా

**డ్రైవర్‌కు తీవ్ర గాయాలు**

దామెర, జూన్ 16 : మండలంలోని ఊరుగొండ పెట్రోల్ బంక్ వద్ద వరంగల్ నుంచి భద్రాచలం వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ అదుపు తప్పి బోల్తాపడిన ఘటనలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. వరంగల్ నుంచి ఆయిల్ లోడ్‌తో వెళ్తున్న ట్యాంకర్ ఊరుగొండ పెట్రోల్ బంక్ వద్ద రహదారిపై అదుపుతప్పి బోల్తా పడింది. ట్యాంకర్‌లోని ఆయిల్ రోడ్డుపై పడిపోగా, వాహనాలు స్కిడ్ కాకుండా స్థానికులు ఆ ప్రదేశంలో మట్టిని చల్లి ట్యాంకర్‌ను రోడ్డుపై నుంచి తొలగించారు. ఈ ఘటనలో హసన్‌పర్తి మండలం జయగిరి గ్రామానికి చెందిన ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ బక్కడి సునీల్ (24) తీవ్రంగా గాయపడడంతో దవాఖానకు తరలించామని ఎస్సై కొంక అశోక్ తెలిపారు.

# ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

- త్వరలోనే గ్రామాల పర్యటన
- బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ఎల్కతుర్తిలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

ఎల్కతుర్తి, జూన్ 16 : హుస్నాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గ్రామాల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై మండల కేంద్రంలో గ్రామాల వారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అతి త్వరలోనే గ్రామాల్లో పర్యటించి విద్య, సాగునీరు, తాగునీరు, వైద్యం తదితర సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దేవాదుల నీరు అన్ని గ్రామాలకు సమృద్ధిగా అందేలా చూస్తానని చెప్పారు. ఎల్కతుర్తి చౌరస్తాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సుకినె సంతాజీ, గోలి రాజేశ్వర్‌రావు, బొల్లెపోగు రమేశ్ బాబు, గొర్రె మహేందర్, శనిగరం వెంకటేశ్ పాల్గొన్నారు.

**సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి..**

భీమదేవరపల్లి : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని ముల్కనూరులో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే వచ్చి దర్బార్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను విన్నారు. కాంగ్రెస్ నాయకులు చిట్టెంపల్లి ఐలయ్య, ఆదరి రవి, కొలుగూరి రాజు, చిదురాల స్వరూప, ఊసకోయిల ప్రకాశ్ పాల్గొన్నారు.

# మత రాజకీయాలను తిరస్కరించిన ప్రజలు

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

మాట్లాడుతున్న తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

ధర్మసాగర్, జూన్ 16 : ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలు మత రాజకీయాలను తిరస్కరించారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ధర్మసాగర్‌లో రెండు రోజుల ఆ పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల ముగింపు సమావేశంలో మాట్లాడారు. నాడు యూపీఏలో భాగస్వామిగా వామపక్షాలు ఉండడం వల్లే ఉపాధి హామీ, ఆటహక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం తీసుకువచ్చామన్నారు. దేశంలో గడిచిన పది సంవత్సరాల్లో కేంద్రంలోని బీజేపీ సర్కారు ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శించారు. దేశ సంపద, ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడి దారులకు ధారాదత్తం చేశారన్నారు. మతం, కులం పేరుతో ప్రజలను విడదీసి లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రయత్నించిందని, రాముడి పేరుతో రాజకీయాలు చేస్తోందని పేర్కొన్నారు. మత రాజకీయాలను ప్రజలు తిరస్కరించి లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి బుద్ధి చెప్పారన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి భిక్షపతి, నాయకులు శ్రీనివాస్, కరుణాకర్, ఎల్లేశ్, లక్ష్మణ్, రాజు, భిక్షపతి, సంతోష్, శంకర్, మల్లయ్య పాల్గొన్నారు. కాగా, శిక్షణా తరగతుల్లో భారత రాజ్యాంగం- లౌకిక వాద పరిరక్షణ వంటి అంశాలపై శిక్షణ కార్యకర్తలు ఇచ్చారు. రిటైర్డ్ ప్రొఫెసర్ మార్క శంకర్ నారాయణ, కులం, మతోన్మాదంపై ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసఫ్ శిక్షణ ఇచ్చారు.

## కాంగ్రెస్ కార్యాలయ వివాదంపై దృష్టి

**ఇంతెజార్‌గంజ్ సీఐ, ఏసీపీ ఆరా.. 'నమస్తే తెలంగాణ' ఎఫెక్ట్**

కాశీబుగ్గ, జూన్ 16: కాశీబుగ్గలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై పోలీసులు దృష్టి సారించారు. కాశీబుగ్గ ప్రాంతంలో శనివారం 'కాంగ్రెస్ కార్యాలయమా.. ప్రైవేట్ వ్యక్తుల ఆస్తా.. అంటూ ఫ్లెక్సీలు వెలిశాయి. ఈ మేరకు ఆదివారం నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైంది. దీనిపై ఇంటెలిజెంట్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు ఆరా తీసి వివరాలు సేకరించినట్లు తెలిసింది. అలాగే, వరంగల్ ఏసీపీ నందిరాంనాయక్‌తోపాటు ఇంతెజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ ఫ్లెక్సీలు కట్టిన కాంగ్రెస్ కార్యకర్తలపై ఆరా తీసినట్లు సమాచారం. వెంటనే వారితో పాటు డివిజన్ ముఖ్య నాయకులను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వివరాలు సేకరించారు. షటర్లకు సంబంధించిన దస్తావేజులు, ఆదాయానికి సంబంధించిన వివరాలను సీఐ తెప్పించుకున్నట్లు తెలిసింది. అలాగే, ఏసీపీ పార్టీ నేతలతో మాట్లాడారు. షటర్ల విషయాన్ని మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని వారికి మంత్రి సూచించినట్లు తెలిసింది.

## ఇన్‌స్టాలో వేధింపులపై ఫిర్యాదు

కరీమాబాద్, జూన్ 16: తనను, తన కుటుంబాన్ని ఇన్‌స్టాగ్రాంలో దుండగులు మెసేజ్‌లు పెట్టి, తిట్లతో వేధిస్తున్నారని, వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని శంభునిపేటకు చెందిన నీలం మానస ఆదివారం మిల్స్‌కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫేక్ ఐడీతో కొన్ని రోజులుగా తనను తిడుతూ మెసేజ్‌లు పెడుతున్నారని, 30 వేల రూపాయలు ఇస్తేనే మెసేజ్‌లు ఆపుతానని బెదిరిస్తున్నారని తెలిపింది. వారి వల్ల తాము ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది. వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరింది.

# కొనసాగుతున్న జర్నలిస్టుల క్రీడాపోటీలు

- వాలీబాల్ విన్నర్స్ వరంగల్ వారియర్స్ టీం
- చెస్ విజేత ఆడెపు మహేందర్

హనుమకొండ చౌరస్తా, జూన్ 16 : గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్టుల స్పోర్ట్స్ మీట్ కొనసాగుతున్నది. వాలీబాల్, చెస్ పోటీలు ఆదివారం ముగిశాయి. జేఎన్ఎస్‌లో నాలుగో రోజు యంగ్ ఎలక్ట్రానిక్ మీడియా టీం, వీడియో జర్నలిస్టుల టీం మధ్య జరిగిన సెమీఫైనల్ వాలీబాల్ మ్యాచ్‌కు ముఖ్యఅతిథిగా హాజరైన 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లుకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కమిటీ బాధ్యులు క్రీడాకారులను పరిచయం చేశారు. కాగా, వాలీబాల్ ఫైనల్ పోటీల విజేతగా వరంగల్ వారియర్స్ టీం నిలిచింది. అలాగే, చెస్ ఫైనల్ పోటీలో హన్స్ ఇండియా బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్, బిగ్ టీవీ స్టాఫ్ రిపోర్టర్ వేణుగౌడ్ తలపడగా మహేందర్ గెలుపొందారు. క్రీడాకారులను ఐనవోలు దేవస్థానం ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు అభినందించారు.

చెస్ ఫైనల్ విజేతలతో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు

వాలీబాల్ విజేత వరంగల్ వారియర్స్ టీం

## కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రావీణ్య

బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రావీణ్య

హనుమకొండ, జూన్ 16 : హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్‌గా పీ ప్రావీణ్య బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కలెక్టర్‌గా పనిచేసిన సిక్తా పట్నాయక్ నారాయణపేట్‌కు బదిలీపై వెళ్లగా, వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను హనుమకొండ జిల్లాకు బదిలీ చేశారు. ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు హనుమకొండ కలెక్టరేట్‌కు చేరుకొని కలెక్టర్‌గా ప్రావీణ్య బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్‌ను అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, వెంకట్‌రెడ్డి, డీఆర్వో వైవీ గణేశ్, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ, అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రావీణ్య జిల్లా అధికారులతో కాసేపు ముచ్చటించారు.

## వరంగల్ కలెక్టర్ సత్య శారదాదేవిని కలిసిన గ్రేటర్ కమిషనర్

కలెక్టర్ సత్య శారదాదేవికి మొక్క అందజేస్తున్న గ్రేటర్ కమిషనర్

వరంగల్, జూన్ 16 : వరంగల్ కలెక్టర్‌గా భాధ్యతలు చేపట్టిన సత్య శారదాదేవిని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో కలిసి పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హనుమకొండ కలెక్టర్‌గా బదిలీపై వెళ్తున్న ప్రావీణ్యకు పూలమొక్క అందజేసి అభినందనలు తెలిపారు.

**భద్రకాళీని దర్శించుకున్న సత్య శారదాదేవి**

నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ ఆలయాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆదివారం ఉదయం ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఈవో శేషుభారతి, ప్రధాన అర్చకుడు భద్రకాళీ శేషు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం భద్రకాళీ అమ్మవారికి కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు మహా మండపంలో ఆమెను ఆశీర్వదించి, అమ్మవారి శేష వస్త్రాలు, ప్రసాదం అందజేశారు.

కిష్టమ్మ కుమారులకు అభినందన పత్రం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

## నేత్రదాత కుటుంబానికి అభినందనలు

హనుమకొండ, జూన్ 16 : హనుమకొండ అమరావతీ నగర్ నివాసి చలుమల కిష్టమ్మ ఈ నెల 6వ తేదీన మృతిచెందగా, కుటుంబ సభ్యులు ఆమె కళ్లను దానం చేశారు. ఆదివారం కిష్టమ్మ నివాసంలో జరిగిన దశదిన కర్మ సందర్భంగా తెలంగాణ నేత్ర, అవయవ దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. నేత్రదానం చేసి ఇద్దరి అంధులకు చూపునిచ్చిన కిష్టమ్మ బంధు మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, అభినందన పత్రం అందజేశారు. నేత్రదానాన్ని సామాజిక బాధ్యతగా భావించాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. కార్యక్రమంలో కిష్టమ్మ కుమారులు మధుసూదన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, బంధువులు జనార్దన్‌రెడ్డి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శంకర్రావు యాదవ్, ఉపాధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

## అ'పూర్వ' సమ్మేళనం

శాయంపేట, జూన్ 16 : మండలంలోని గట్లకానిపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1988-89లో పదోతరగతి చదువుకున్న విద్యార్థులంతా 35 ఏళ్ల తర్వాత అదే పాఠశాలలో కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని విషయాలను పంచుకున్నారు. తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను సత్కరించారు.

## న్యాయం చేయాలి

అత్తగారి ఇంటి వద్ద పిల్లలతో నవత

కరీమాబాద్, జూన్ 16 : తనకు న్యాయం చేయాలని ఉర్సుకు చెందిన బలభద్ర నవత కోరింది. తనను అకారణంగా కొట్టిన అత్తగారి కుటుంబ సభ్యులపై పోలీసులకు ఫిర్యాదు చేశానని, కొన్ని రోజులుగా వారు పరారీలో ఉన్నారన్నారు. అప్పటి నుంచి తాను తల్లిగారి ఇంటి వద్దే ఉంటున్నట్లు చెప్పింది. దీంతో తనకు, తన పిల్లలకు ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఆదివారం తన అత్తగారి ఇంట్లోకి పిల్లలతో కలిసి వెళ్లింది. తనకు ఏం జరిగినా అత్తగారి బాధ్యతే అన్నారు.

# పర్మిషన్ పేరుతో దళారుల ఇష్టారాజ్యం

- ఇటుక బట్టీలకు పెద్ద చెరువు నల్లమట్టి తరలింపు
- బొందలగడ్డగా చెరువు
- ఇరిగేషన్ శాఖ వ్యక్తిని నియమించినా ఆగని మట్టి తరలింపు

ఊరుగొండ పెద్ద చెరువులో ఏర్పడిన పెద్ద గొయ్యి

నల్లమట్టి తోడుతున్న ఎక్స్‌కవేటర్

దామెర, జూన్ 16 : మండలంలోని ఊరుగొండ పెద్దచెరువు బొందలగడ్డగా మారడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఇరిగేషన్, మైనింగ్ శాఖ అధికారులు నల్లమట్టి కోసం ఇచ్చిన అనుమతి పత్రాన్ని కొంత మంది దళారులు చూపెట్టి నాలుగు రోజులుగా నగరానికి నల్లమట్టి, మొరం తరలించడంతో పెద్ద చెరువులో కిలోమీటర్ మేర పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. మట్టి మాఫియా పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఎక్స్‌కవేటర్లను ఉపయోగించి నలభై టిప్పర్లలో మట్టిని వరంగల్ సమీపంలోని ఇటుక బట్టీలు, వెంచర్లకు తరలిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. కొంత మంది అధికారులు ముడుపులు తీసుకుని ప్రభుత్వ అనుమతులు ఇవ్వడం వల్లే ఊరుగొండ పెద్ద చెరువు బొందలగడ్డగా మారిందని స్థానికులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. టిప్పర్ మట్టిని రూ.7వేలకు దళారులు విక్రయిస్తున్నారని పేర్కొంటున్నారు. మట్టి తరలింపుపై విమర్శలు రోజురోజుకూ పెరగడంతో ఇరిగేషన్ శ